



రాక రాక చాలా కాలానికి తమ యింటికొచ్చిన సుభద్రమ్మతో యేవేవో కబుర్లు చెప్పుకొంటూ కూచుంది సావిత్రి.

'చాలా రోజుల్నించి మా యింటికి రావడం మానేశావ్ సావిత్రీ! ఓసారి రా! ఇంట్లో కూచుంటే, విసుగు పుట్టదూ! వారానికో సారయినా కాళ్ళు కదుపుతూ వుండాలి...' అంది సుభద్రమ్మ.

సుభద్రమ్మ, హైస్కూలు హెడ్ మాష్టారిగారి సతీమణి. సావిత్రికి దూరపు బంధువు కూడాను. చాలా కలుపుగోలుగా వుంటుంది. ఆమెను చూస్తుంటే, లక్ష్మీదేవిని సమక్షంలో చూస్తున్నట్టే వుంటుంది. అందుకే, సావిత్రికి సుభద్రమ్మంటే, యెనలేని గౌరవం, అభిమానమూను. ఆమెతో మనసు విప్పి మాట్లాడేస్తూ వుంటుంది.

'ఏమిటో పిన్నిగారూ, యెప్పుడూ తీరిక చిక్కదు. పిల్లల బట్టలు కుట్టుకుంటూ కూచోవడమో, పక్కె రుబ్బడమో, మా వారి షర్టులకి, పేంట్లకి విరిగి పోయిన గుండీలు తీసి, కొత్త గుండీలు వేయడమో, లేకపోతే యేదో పుస్తకం చదువుకోవడమో... ఇలాగే కాలం గడిచిపోతూ వుంటుంది. అదీగాక, యెక్కడికయినా బైలుదేరాలంటే, ఇంటికి తాళం వేసుకు వెళ్ళాల్సిందే! అంటే, ఆరట్లో యే వస్తువూ లేకుండా, అన్నీ యింట్లోకి చేర్చి బైలుదేరితే తప్పించి, మరో మార్గం లేదు. ఆ ఓపిక లేక, యెక్కడికీ బైలుదేరడమే మానుకున్నాను.' అంది మెల్లగా మందహాసం చేస్తూ.

'అలాగనుకొని ఇంట్లో కూచుంటే, స్నేహాలు, బంధుత్వాలు, ఎట్లా సన్నిహిత మౌతాయమ్మా? ఏదో వీలు చూసుకొని వస్తూ వుండాలి గాని...'

'అలాగే పిన్నిగారూ! ఓ రోజు వీలు చూసుకొని వస్తానండి...'

'పిల్లల్ని తీసుకుని రా...'

'అలాగే!'

వీళ్ళిలా మాట్లాడుకుంటూన్న తరుణంలో నాటకంలోని పాత్ర రంగస్థలం మీదికొచ్చినట్టుగ 'అక్కయ్యగారూ, యేం చేస్తున్నారు?' ద్వారం దగ్గర్నించే సరాగంతో అనుకుంటూ వచ్చింది కాంతం.

'రండి కాంతంగారూ! సుభద్రమ్మ పిన్ని

## వరుడు కావలెను

గాజుల బలిజ కులమునకు చెందిన 25 సం॥ల వయస్సుగల చక్కని వధువునకు మంచి సాంప్రదాయం, చదువు, సంస్కారం, మంచి ఉద్యోగము గల 27 సం॥ల వరుడు కావలెను. వివరములకు బాక్సు నెం. W-64 C/o, ఆంధ్రపత్రిక, సచిత్ర వారపత్రిక, 7, తంబు చెట్టి వీధి, మద్రాసు—1 కి వ్రాయవలెను.

## తెల్ల వెంట్రుకలుండవు

పొగడడం మాకు ఇష్టంలేదు. కాని మా "కేష్ రంజన్" ఆయుర్వేదిక్ సెంటెడ్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చును. మొదట తెల్ల వెంట్రుకలు నల్లవిగామార్చి, అటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి కంటిచూపు వృద్ధిపరచును. లాభంపొందినవారు 1000 పైగా మాకు వ్రాసి యున్నారు. లాభంలేకున్న డబ్బు వాపసు. ధర రు. 10/—

Prem Trading Co. (V.N.)
P.O. Katri Sarai (Gaya)



దీర్ఘ రోగులకు
ఉత్తమ వైద్యము

...ంసకత్వము, శుక్ల నష్టము, ...మేహరోగము, అసంతృప్తి, ...బ్బసము, (దమ్మ), బోధ ...ల్లు, చెవుడు, కడుపునొప్పి, మొ॥ ... వ్యాధులకు పోస్టులు ద్వారాకూడా వైద్యము చేయబడును.

బాలాజీ వైద్యశాల. డా: సి. కుమారస్వామి దేవర ...వి. బి. రోడ్, తెనాలి. ఫోన్ 551.
బ్రాంచి 9—ఎ, శివాజీ స్ట్రీట్, మద్రాసు—17

## 35సం॥ అనుభవం

వరి బీజము బుడ్డలు బీజకుట్లు మొదలగు వ్యాధులకు ఆపరేషన్ లేకుండా గ్యారంటిగా బాగుచేయబడును

వివరములకు: రా అండ్ కో ఆసుపత్రి

గౌలిగూడ నయ బస్ డిపో ఎదుట, రామ్ మందిర్ రోడ్, హైదరాబాద్-12 ఆ.ప్ర
ఆఫీస్ ఫోన్: 42870 ఇంటి ఫోన్: 38544


# అక్కయ్యగారూ!

గరాస్సీనూ మాట్లాడుతూ కూచున్నాను. మీరూ కూచోండి...' అంది సావిత్రి.

సుభద్రమ్మ కాంతం కేసి విప్పారు చూసి, అంతలోనే విస్తుపోయి, కనుబొమలు ముడుచుకుంటూ ఆలోచనలో పడింది

'కూచుందుకు నాకు తీరిక యెక్కడుంది అక్కయ్యగారూ! ఇంటి చాకిరితోనే రోజంతా గడిచిపోతోంది. పంచదారంటే, వో గ్లాసుడు బదులిద్దురూ! సాయంత్రం తెప్పించి యిచ్చేస్తాను. కరువుకి తోడు, పంచదార ఖర్చు యెక్కువై పోతుంది ... ఏమిటో!' గడగడా మంచినీళ్ళు తాగినట్లు చెప్పుకుపోయింది కాంతం.

సావిత్రి, కాదనలేక పోయింది. కాంతంకి యేదో ఒకటి అప్పుగా తీసుకుపోతూండటం. పరిపాటయ్యిందని సావిత్రి మనస్సులో అనుకున్నా, లేదనే మనస్తత్వం కాదు గాబట్టి లేచింది.

'కూచోండి పిన్నిగారూ, యిప్పుడే వచ్చేస్తాను...' అంటూ వంటగది కేసి దారి తీసింది సావిత్రి. కాంతం, ఆమెను అనుసరించింది.

కాంతం వెళ్ళాక తిరిగొచ్చింది, సావిత్రి.

'ఈవిడ హెల్తు ఇన్‌స్పెక్టరుగారి భార్య కదూ సావిత్రీ!' ప్రశ్నించింది, సుభద్రమ్మ.

'ఔను పిన్నిగారూ! పేరు కాంతం...'

'వాళ్ళకేం తక్కువని అప్పుకి బైలుదేరింది?'

సావిత్రి మెల్లగా మందహాసం చేసింది.

'తక్కువని కాదు పిన్నిగారూ! డబ్బు కూడబెట్టాలన్న యావ ఒక పక్క పీకు తుంటే, డబ్బు ఖర్చు బెట్టడానికి భయమేస్తుంది వీళ్ళకి. అందుకే, యిలా అప్పుకని బైలుదేరడం ఒక అలవాటుగా చేసుకున్నారు. మరి కాస్సేపటికి, యే ధనియాలో కాఫీపొడో, అడగడానికొస్తుంది...' అంది.

సుభద్రమ్మ ఆశ్చర్యంగా బుగ్గలు నొక్కుకుంది.

'ఇది మరీ విడ్డూరంగా వుంది. ఏదో అవసరానికి యెప్పుడో అప్పుకని బైలుదేరతాం గాని, ఆ అవసరం అనుక్షణం అంటే యెట్లా? అలా అడగడానికి అభిమానం అడ్డురాదో యేమిటోమరి: అటువంటప్పుడు యెవ్వరూళ్ళు నిర్మొహమాటంగా వున్నా లేదని చెప్పేస్తే ఆకాస్త రోగం కుదురుతుంది.'

'అలా చెప్పడానికి యెందుకో మనస్కరించదు పిన్నిగారూ! అబద్ధం చెప్పడమంటే, యేదో తప్పు చేసినట్టుంటుంది!'

సుభద్రమ్మ ఓ నిట్టూర్పు విడిచింది.

'నీ సంజాయిషీ మరీ బావుందమ్మాయ్... అదిగో, అటువంటి నీ బలహీనత కనిపెట్టే, ఆవిడ నీ యింటిమీద పడుతోంది! ఔనూ, నాకు తెలీక అడుగుతాను—నిన్ను ఆవిడ 'అక్కయ్యగారూ' అని సంబోధిస్తుందేమిటి? నీ వయస్సెంత? ఆవిడ వయస్సెక్కడ? రేపోనాడో, అత్తగారు కాబోతోందేమో! అటువంటి వ్యక్తి నిన్ను 'అక్కయ్యగారూ!' అని సంబోధిస్తుంటే, నువ్వెట్లా సహిస్తున్నావూ అంట!' అంది సుభద్రమ్మ.

సావిత్రి, సౌమ్యంగా నవ్వేసింది. ఈ ప్రశ్న ఆమధ్య భర్త కూడా వేశారు. కాని, యేం చేస్తుంది తను?

'పోనీలెండి పిన్నిగారూ: అందరూ ఒక్కలా వుండరు. కొందరి మనస్తత్వాలు, చాలా చిత్రంగా వుంటాయి. అటువంటి వారిలో కాంతం ఒకరనుకుందాం. నిజానికి, ఆమె తాను వయస్సులో చిన్నదిగా చెలామణీ అవ్వాలని అభిలషిస్తూ వుందేమో! నన్నేకాదు లెండి...చాలామందిని అట్లాగే సంబోధిస్తుంది. ఈ సంబోధనతో ఆమె సంబరపడుతూ వుంటే, తృప్తి చెందుతూ వుంటే, ఆమె సంతోషాన్ని మనమెందుకు చెదరగొట్టాలి చెప్పండి? ఆ సంబోధన వల్ల మనకొచ్చిన నష్టమేం లేదుగ!' అంది సావిత్రి మందహాసంతో.

సుభద్రమ్మ, సావిత్రి సహనాన్ని, ఆమె ఔదార్యాన్ని, మనసులో అభినందించుకుంది.

'అయితే, నేనూ నిన్ను 'అక్కయ్యగారూ.' అని సంబోధిస్తాననుకో. అప్పుడూ 'నాకేం' అని వూరుకుంటావా?' నవ్వుతూ అందామె.

సావిత్రి యీసారి నిండుగా నవ్వేసింది.

'అలా పిలవడంలో మీకు తృప్తి వుంటే, నాకేం అభ్యంతరం చెప్పండి? అయినా, మీరు ఆత్మవంచన చేసుకోలేరుగా!'

'అదీ నిజమేలే! ఆత్మవంచన చేసుకోవడం, అందరికీ చాతకాదు. సరే, ...

విషయంలో నీకేం నష్టం కలిగిందంటావు? నాకే కష్టమనిపిస్తోంది...'

'అదికాదు పిన్నిగారూ !'

'నువ్వు పిలిపించుకోవడం లేదు...ఆవిడే పిలుస్తుందంటావు, అని నాకూ తెలుసు, అయితే, నువ్వా సంబోధన్ని వారించేంతవరకూ, నీ సుముఖత కూడా వుందని అనుకోవడంలో తప్పులేదు. ఏమైనా నువ్వు జాగ్రత్తపడాలి. ఓసారి గట్టిగా అడిగేసెయ్. అక్కడితో, అట్లా సంబోధించడం మానేయడమేకాదు... ఈ అప్పిచ్చే బాధ కూడా తగ్గొచ్చు' సలహా యిచ్చింది, సుభద్రమ్మ.

చాలా యిరుకున పడ్డట్టుగా మొహం పెట్టింది, సావిత్రి.

'అంత నిష్కర్షగా చెప్పలేను పిన్నిగారూ' అంది, మెల్లగా.

సుభద్రమ్మ తేలిగ్గా ఓ నిట్టూర్పు విడిచింది.

'నా తెలివిగాని నీకు అంత ధైర్యం యెట్లా వస్తుంది? సరేలే... ఇదేదో నేను చూసుకుంటాలే ... సమయం రాకుండా పోతుందా? మరి, నే వెళ్ళొస్తా...' లేచింది, సుభద్రమ్మ.

'మంచిది పిన్నిగారూ!'

'మళ్ళోసారి రా...'

అంతవరకూ బాగానేవుంది. కాని, చీటికీ మాటికీ యేదో ఒహ వస్తువు అప్పుగా తీసుకెడుతూ వుంటే, అలా యిస్తూ వుండటంలో నీకు నష్టం లేదంటావా ?' సూటిగ సావిత్రి మొహంలోకి చూస్తూ అందామె.

చప్పున జవాబు చెప్పలేక పోయింది సావిత్రి. ఔనుమరి ! ఏం జవాబు చెబుతుంది ? కాంతం అప్పు తీసుకెళ్తున్న విషయంలో తాను నష్టపోవడం లేదని, యెట్లా ఖచ్చితంగా చెప్పగలదు ? పచ్చిమిరపకాయలని, కరివేపాకని, తాలింపు గింజలని...యీరకం వస్తువుల్ని అప్పుగా తీసుకెళ్తే, వాటిని యెవరూ తిరిగి యివ్వరు. ఇచ్చినా, పుచ్చుకోవడం సబబుగా వుండదు. వెలపొడుగునా అలా తీసుకునే పద్ధతి అయితే, అదీ ఒక నష్టమేగా యిచ్చేవాళ్లకి !

'అంతగా నష్టపోయేదేమీ వుండదులెండి పిన్నిగారూ. కరివేపాకు, పచ్చిమిరప, యిటువంటివేవో తీసుకెళ్తే, మనం తిరిగి అడగలేం కూడాను...అదో పెద్దనష్టం జాబితాకి రాదు కదండీ !'

సుభద్రమ్మ నవ్వింది. సావిత్రి అమాయకత్వం, యిప్పుడు పూర్తిగ ఆమెకి అవగాహన అయ్యింది.

'నీ అమాయకత్వం చూస్తుంటే, నాకెంతో జాలేస్తుంది సావిత్రీ: ఇట్లా నీ దగ్గర్నించి యేదో ఒహటి అప్పుగా తీసికెళ్తుండటం మూలాన వాళ్లు యే కొద్దిపాటి లాభమైనా పొందాలనేగా. యిదో అలవాటుగా పెట్టుకుందా కాంతం ? ఈ విజాన్ని నువ్వెందుకు గ్రహించవు? పోనీ, నువ్వడిగినప్పుడమైనా, ఆవిడ యిస్తుందా?'

'నేను అడగడమంటూ సాధారణంగా వుండదు పిన్నిగారూ !'

'అయితే, యీ వన్‌వే ట్రాఫిక్ ఆరోగ్యకరం కాదు సావిత్రీ: నీకు అనుభవం లేకపోయినా, పెద్దదాన్ని చెప్తున్నాను ఆలోచించు. 'అక్కయ్యగారూ !' అంటూ ఆమె మురిపెంగా సంబోధించేసరికి, నువ్వు మురిసి పోతున్నట్టున్నావు. అసలు, అటువంటి పొగడ్తలకి దూరంగా వుంటేనే మంచిది. అదీగాక, నువ్వు ఆవిడచేత 'అక్కయ్యగారూ !' అని పిలిపించుకోవడం,

తలాగే!'

సుభద్రమ్మను గుమ్మందాకా సాగనంపి తిరిగొచ్చింది సావిత్రి. ఆమెకి అర్థం కాలేదు, సుభద్రమ్మ యేం చేయబోతోందో!


* * *

శ్రావణ శుక్రవారంనాడు వరలక్ష్మి వ్రతాన్ని జరుపుకుంటున్న సందర్భంలో ముత్తయిదువుల్ని ఆహ్వానించింది సావిత్రి. అలా వచ్చినవారిలో, సుభద్రమ్మ, కాంతం కూడా వున్నారు.

పూజానంతరం, యెవరైనా మంగళహారతి పాడండంది సావిత్రి. అదే అనువైన అదనుగా తోచింది సుభద్రమ్మకి.

'కాంతం అక్కయ్యగారూ, మీరు పాడండి ... మీ పాట వినాలని యెన్నాళ్ళనించో కుతూహలంగా వుంది' అంది సుభద్రమ్మ.

అక్కడున్న ముత్తయిదువుల్లో సుభద్రమ్మే వయస్సులో పెద్ద. అటువంటి సుభద్రమ్మ కాంతంని 'అక్కయ్యగారూ!' అని సంబోధించడం, అందరికీ ఆశ్చర్యం కలిగించింది. కొందరు, కాంతం రోగం కుదురుతుందన్న సంతృప్తిని, వింపు



కున్నారు మనసులో. సావిత్రికి అప్పుడర్థమయ్యింది, ఆ రోజు సుభద్రమ్మ అన్న మాటలకి అంతరార్థం.

ఇహ పోతే, కాంతం పరిస్థితి వర్ణనాతీతం. ఏటువంటి సూచనలూ లేకుండా పెనుతుఫాను వచ్చినట్లయ్యిందామెకి. ఆమె మొహం పాలిపోయింది. ఒక పక్క కోపం పెల్లుబుకుతోంది. అయితేనేం— అంతమంది సమక్షంలో, అదీ పూజా సమయంలో కోపం తెచ్చుకుని నాలుగు మాట్లాడ్డం సమంజసంగా, సబబుగా వుండదని వోసారి మనసులో అనుకుని, తమాయించుకుంది.

'ఏమిటండీ పిన్నిగారూ, నన్ను మీరు 'అక్కయ్యగారూ!' అని సంబోధిస్తున్నారు?' అంది, కోపాన్ని అణచుకుంటూ. అయినా, ఆమె మొహంలో కొత్తగా చోటు చేసుకున్న యెరుపురంగు లేతగా అగుపిస్తూనే వుంది.

'తప్పేముందండీ?' అదేం అసమంజసంగా లేదన్నట్లు, సబబుగానే వుందన్నట్లుగా, మామూలు ధోరణిలో యెదురు ప్రశ్న వేసింది, సుభద్రమ్మ.

# అక్కయ్యగారూ!

కాంతంకి వొళ్ళు మండింది. 'మీరు పెద్దవాళ్ళయ్యుండి అట్లా అనడం బాగు లేదు పిన్నిగారూ: మీ వయస్సెంత? నా వయస్సెంత చెప్పండి! మీ కంటె నేను యెన్నో యేళ్ళు చిన్నదాన్ని. మీరు నన్ను 'అక్కగారూ' అని సంబోధించడం, భావ్యంగా లేదు...' అంది విసురుగా, కాంతం.

సుభద్రమ్మ కోపం తెచ్చుకోలేదు. నవ్వుగా మందహాసం చేసింది.

'మరవుతే, సావిత్రి మీ కంటె వయస్సులో చిన్నది కాదా? ఆమెని మీరు 'అక్కయ్యగారూ:' అని యెట్లా సంబోధిస్తున్నారు? మీ విషయంలో పేర్కొన్న యీ తర్కం ఆమె విషయంలో మీరు విస్మరించారా? మీరిప్పుడు బాధపడినట్లు, కోపగించుకున్నట్లు, సావిత్రి బాధపడదనీ, కోపం తెచ్చుకోదని మీరెట్లా అనుకున్నారు! నియమం అన్నది, అందరికీ ఒకటే కదా!' అంది సుభద్రమ్మ.

కాంతం నిశ్చేష్టురాలైపోయింది. ఆమె నోట మాట రాలేదు. కాంతం ఇరుగుపొరుగు వాళ్ళు, సుభద్రమ్మ చొరవకి యెంతగానో మురిసిపోయారు. ఇటువంటి రోజు యెప్పుడొస్తుందా అని వాళ్ళు యెదురు చూస్తున్నారాయె. ఆ రోజు వచ్చేసరికి ఆనందం కాదూ మరి!

'బాగా అడిగారు పిన్నిగారూ! ఆమె కంటె వయస్సులో మేం చిన్నవాళ్ళమే అయినా, మేం ఆమెకి అక్కయ్యలం...' నవ్వుతూ అంది, కాంతం పొరుగావిడ సరోజ.

సావిత్రికి కంగారు పట్టుకుంది.

'పోనీలెండి పిన్నిగారూ! ఇప్పుడవన్నీ యెందుకు లెద్దురూ! కాంతంగారూ, ఓ మంగళహారతి పాడండీ!' అంది, అక్కడితో ఆ ప్రస్తావనకి స్వస్తి చెబుతూ.

కాంతం మూతి విర్చుకుంది. ఆమె కళ్ళు చింతనిప్పుల్లా మెరుస్తున్నయ్.

'పాడించావు కదమ్మా. మంగళహారతి! ఇంక నేనెందుకు పాడ్డం...? ఆమెనే పాడమను...' వుడుకు మోత్సంగా అంది. సావిత్రే దీనికంతటికీ కారణమని ఆమె వూహ.

సావిత్రి బాధపడింది.

'కంగారుపడకు సావిత్రీ! నేనే పాడతాలే!' అంటూ సుభద్రమ్మ యెంతో శ్రావ్యంగా మంగళహారతి పాడింది. ఆమె మధురగానాన్ని, అక్కడున్న వాళ్ళందరూ (కాంతం మినహా) ప్రశంసించారు.

ఆ రోజు జరిగిన అవమానం, కాంతం జీవితంలో యెప్పుడూ మర్చిపోలేదు. ఆమెకి లోలోన అక్కడున్న వాళ్ళందరిపై, ముఖ్యంగా సావిత్రి, సుభద్రమ్మలపై కసి యేర్పడింది. కాని, యేం చెయ్యగలదు? ఫలదానం తీసుకొని, యెవ్వరికీ చెప్పకుండానే జారుకుంది విసురుగా.

అందరూ నవ్వుకున్నారు, యేకకంఠంతో.

'మరెప్పుడూ నిన్ను 'అక్కయ్యగారూ!' అని సంబోధించదులే సావిత్రీ:' వెళ్ళిపోతూ అంది, సుభద్రమ్మ.

నిజమే! ఆ రోజునించీ అటువంటి సంబోధన కాంతం నోట రాలేదు. అంతే కాదు—సావిత్రి యింటికి అస్తమానం రావడమూ తగ్గిపోయింది.

'బతికాం...' అనుకుంది తృప్తిగా, సావిత్రి. మనస్సులో సుభద్రమ్మకి కృతజ్ఞత తెలుపుకుంది.

